ప్రజాశక్తి

శుక్రవారం 6 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

తగ్గిన ఓటర్లు

- గత ఎన్నికల కంటే స్వల్పంగా తగ్గుదల
- పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికం

ఓటర్ల జాబితాలో నమోదు, మార్పులు, చేర్పుపై గుంటూరు నగరంలో ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సాధారణంగా ఓటర్ల సంఖ్య పెరుగుతూ ఉంటుంది. ఈ సారి ఓటర్ల సంఖ్య తగ్గింది. 2019 సార్వత్రిక ఎన్నికల కంటే ఈసారి కొన్ని నియోజకవర్గాల్లో తక్కువగా ఓటర్లు ఉండటాన్ని పరిశీలిస్తే ప్రతిపక్షాలకు చెందిన ఓటర్లను తగ్గించినట్టు తెలుస్తోంది. ప్రధానంగా మంగళగిరి నియోజకవర్గంలో నాలుగేళ్లలో జనాభా భారీగా పెరిగారు. నివాసాలు పెరిగాయి. కానీ ఓటర్ల పెరుగుదల కనిపించలేదు. 2019లో మంగళగిరి నియోజకవర్గంలో 2,73,322 మంది ఉండగా తాజా జాబితాలో 2,73,932 మంది ఉన్నారు. నాలుగేళ్లలో

▶ 2లో

నియోజకవర్గం	2019	2023
పెదకూరపాడు	2,25,458	2,21,700
చిలకలూరిపేట	226205	2,27,395
నర్సరావుపేట	224266	2,25,513
సత్తెనపల్లి	234079	2,30,964
వినుకొండ	254069	2,56,434
గురజాల	271207	2,71,545
మాచర్ల	252748	2,54,280
తాడికొండ	202115	1,99,465
మంగళగిరి	2,73,322	2,73,932
పొన్నూరు	2,29,486	2,23,217
తెనాలి	263477	2,57,889
ప్రత్తిపాడు	253425	2,54,815
గుంటూరు (ప)	271911	2,64,741
గుంటూరు (తూ)	235597	2,37,023

జిఒ కాపీలను దహనం చేస్తున్న నాయకులు

జీవో 1ను ఉపసంహరించుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబురావు
- గుంటూరులో నిరసన ప్రదర్శన, జీవో ప్రతుల దహనం

ప్రజాశక్తి-గుంటూరు

భావ ప్రకటన స్వేచ్ఛను హరించే జీవో 1ను ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు అన్నారు. రోడ్‌షోలు, ర్యాలీలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా తెచ్చిన జీవోకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్‌విలాస్ సెంటర్లో జీవో కాపీలను దహనం చేశారు. సిపిఎ నగర కార్యదర్శి కె.నళినికాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిహెచ్.బాబురావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా పాతయాత్రలు, రోడ్‌షోలు చేయలేదా? అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం పౌరులకు భావ ప్రకటన స్వేచ్ఛను కల్పించిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ స్వేచ్ఛను కాలరాస్తోందని మండిపడ్డారు. కందుకూరు, గుంటూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలను ఆధారం చేసుకుని ఈ నిర్ణయం తీసుకోవటం సరికాదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయడం, నిరసనలు తెలియజేయడం ప్రజల హక్కు అని అన్నారు. అలాంటి హక్కులను కాలరాయడం ప్రజలు క్షమించరని, తగు సమయంలో బుద్ధి చెవుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు వారి సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తుంటే నిర్బంధాలు ప్రయోగిస్తోందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై.నేతాజి, ఎం.రవి, ఎస్ఎస్.చెంగయ్య, ఎన్.భావన్నారాయణ, ఇ.అప్పారావు, బి.కోటేశ్వరి, డి.వెంకటరెడ్డి, జె.శివశంకర్, జె.వి.రాఘవులు, బి.శ్రీనివాసరావు, డి.లక్ష్మీనారాయణ, కిరణ్, కమలాకర్, శివాజీ, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

అకాల వర్షం.. మిర్చి రైతుకు భయం

ప్రజాశక్తి - మాచర్ల : అధిక వర్షాలు, చీడపీడల నుండి పైరును కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన రైతులకు వాతావారణ తాజా పరిస్థితులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మిర్చి పంట చేతికి వచ్చే సమయంలో ఆకాల వర్షాలు పడుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కళ్లాల్లో ఉన్న మిర్చిని కాపాడుకోవటంతో పాటు, కోతకు వచ్చిన మిర్చి పంట తడిస్తే ఎక్కడ తాలు కాయలు అవుతాయోనని భయపడుతున్నారు. గురువారం ఉదయం నుండి ఆకాశం మేఘావృతం కావటం, సాయంత్రానికి చిరుజల్లులు పడడం రైతులను భయపెట్టింది. పల్నాడు ప్రాంతంలో ఈ ఏడాది అధికంగా పత్తి పంట సాగు చేయగా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులతో దిగుబడి పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారు. పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో సాగైన మిర్చిని ఇప్పటికే నల్లి పురుగు తీవ్రంగా దెబ్బతీసింది. అనేక వ్యవ ప్రయాసలకోర్చిన రైతులు పంటను ఇప్పటి వరకూ కాపాడుకుంటూ వచ్చారు. ఈ సమయంలో వర్షాలంటే రైతు ఒంట్లో వణుకు పుడుతోంది.

వెల్దుర్తి మండలం మండాదిలో కళ్లంలో మిర్చి పంట వద్ద రైతు

లాడ్జి సెంటర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

టిడిపి నేతల గృహ నిర్బంధం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకున్నందుకు నిరసన తెలపకుండా సీనియర్ నేతలను గురువారం ఉదయం నుంచి గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గృహ నిర్బంధం చేశారు. మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు నజీర్‌అహ్మద్, కోవెలమూడి రవీంద్ర (నాని), పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట

▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

8వ తేదీన గ్రూప్-1 పరీక్ష

జిల్లాలో హాజరు కానున్న 12,242 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఈనెల 8న నిర్వహిస్తున్న ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పరీక్షల ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లతో జెసి రాజకుమారి, ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రెటరీ

▶ 2లో

కోడిపందేలు నిర్వహిస్తే రౌడీషీట్ 2పేజీ

అరుణాంజలి

బలహీనవర్గాల, పేద ప్రజల పక్షపాతి, లింగారావుపాలెం గ్రామ సిపిఎం సీనియర్ కార్యకర్త కామ్రేడ్ పారెళ్ళ సాంబశివరావుగారి మృతి బాధాకరం. వారికివే మా విప్లవ జోహార్లు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం. విప్లవజోహార్లర్పిస్తూ

సిపిఎం గ్రామ-శాఖ, లింగారావుపాలెం
యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

కీ॥శే॥ పారెళ్ళ సాంబశివరావు గారు
లింగారావుపాలెం
జననం : 1-11-1955 మరణం : 27-12-2022

ప్రేమ, ఆప్యాయతలతో, ప్రేమానురాగాలను
పంచి మా భవిష్యత్తుకు బాటలు వేసిన
మీ మరణం మాకు తీరనిలోటు
అశ్రునయనాలతో
కుటుంబ సభ్యులు లింగారావుపాలెం

సంతాప సభ : ది.6-1-2023 శుక్రవారం ఉదయం 10 గం.లకు లింగారావుపాలెంలో జరుగును.

టిడిపి నేతల గృహ నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌ఛార్జి చదలవాడ అరవిందబాబు తదితరులను గృహ నిర్బంధం చేశారు. పోలీసులను ప్రతిఘటించి ఆనంద్‌బాబు బయటకు వచ్చి జీవో ప్రతులను దహనం చేశారు. టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో ప్రతులను దహనం చేశారు. నాయకులు ఎన్.శేషయ్య, టి.రమాదేవి, వి.గురుమూర్తి, ఎం.గంగాధర్, ఎం.ఈశ్వరరావు, డి.ఏసుబాబు, వి.ఏడుకొండలు, గిరి గణేష్, బి.శంకర్, జి.శ్రీనివాస్, షాహిద్ బాబు, అంకమ్మరావు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే డి.నరేంద్ర కుమార్‌ను పొన్నూరు మండలం చింతలపూడిలో ఆయన నివాసంలో పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నరసరావుపేటలోని టిడిపి కార్యాలయం వద్ద జీవో ప్రతులను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు దహనం చేశారు. నాయకులు షరీఫ్, మాబు, బడే బాబు, మారుతి, నాగూర్, పాపారావు, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. తాడేపల్లిలోని టిడిపి కార్యాలయానికి సమీపంలో నిరసనకు శ్రేణులు సిద్ధమవగా సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వాగ్వాదం తలెత్తింది. పలువుర్ని స్టేషన్‌కు తరలించారు. టిడిపి పట్టణ కార్యదర్శి డి.దాసు, నాయకులు సిహెచ్.శివుడు, ఇట్టా భాస్కర్, కెటివి ప్రసాద్, రాజేష్‌రెడ్డి, ఈశ్వరి, శాంసన్, ఎ.కుసుమ పాల్గొన్నారు.

టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక గుడ్‌షెఫర్డ్ స్కూలు వద్ద గురువారం జిల్లా స్థాయి టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలను టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు పివి సురేష్‌బాబు ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిం చాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారు ఢ్యానికి దోహదపడతాయన్నారు. కమిటీ సభ్యులు అడ్వకేట్ దూల నాగరాజు సిహెచ్ రాంబాబు, వై.కిరణ్, గాలమ్ అనిలు, షేక్. యాసిన్లు, దూల నాగార్జున పాల్గొన్నారు.

తగ్గిన ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

610 మంది మాత్రమే పెరిగారు. ఈమేరకు అధికారులు గురువారం జిల్లాలో ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించారు. తాజా జాబితా ప్రకారం గుంటూరు లోక్‌సభ పరిధిలో 17,11,082 మంది ఉండగా పల్నాడు జిల్లాలో నర్సరావుపేట లోక్‌సభ పరిధిలో 16,87,820 మంది ఉన్నట్టు అధికారులు గుర్తించారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో 2019లో 16,88,032 మంది ఉండగా తాజా జాబితాలో 16,87,820 మంది మాత్రమే ఉన్నారు. 212 మంది ఓటర్లు తగ్గారు. పల్నాడు జిల్లాలో 28 మండలాలు, ఎనిమిది మున్సిపాల్టీలున్నా జనాభా కూడా అత్యధికంగా ఉన్నా ఓటర్ల సంఖ్య తక్కువగానే ఉంది. గుంటూరు జిల్లాలో 18 మండలాలు, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌లు, తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీలు కలిపి 17,11,082 మంది ఓటర్లున్నారు. 2019లో 17,29,333 మంది ఉన్నారు. 18,251 మంది ఓటర్లు తగ్గారు. అయితే రెండు జిల్లాలోనే మహిళా ఓటర్లు స్వల్పంగా అధిక సంఖ్యలో ఉన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఈ ఓటర్ల జాబితాలతోనే జరుగుతాయని భావిస్తున్నారు. మరోసారి ఓటర్ల జాబితాల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తారని తెలిసింది.

వాస్తవంగా జనాభా కన్నా కొన్ని నియోజకవర్గాల్లో ఎక్కువ ఓటర్లు ఉన్నారంటూ ప్రచారమైనా తాజా జాబితాల్లో మార్పులు జరిగాయి. తెనాలి, పొన్నూరు, తాడికొండ, సత్తెనపల్లి, పెదకూరపాడు, వినుకొండలో ముసాయిదా జాబితాలకు, తాజా జాబితాలకు మార్పులు జరిగినట్టు తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా 2019 ఎన్నికల సమయంలో, 2023 జనవరి ఒకటో తేదీ నాటికి ఉన్న ఓటర్ల జాబితా పట్టికలో పరిశీలించవచ్చు

కేసుల దర్యాప్తును వేగవంతం చేయండి

పట్టాభిపురం స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఆదేశాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పట్టాభి పురం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగిరపర్చాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లాకప్, కంప్యూటర్ రూం, ఇతర అంశాలను ఆయన అధికారులతో చర్చించారు. ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. స్నాచింగ్ కేసులు జరుగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాత్రి డ్యూటీ చేస్తున్న సిబ్బంది ఫింగర్ ప్రింట్ డివైజ్ వాడాలని సూచించారు. ఈ డివైజ్‌లను ఆయన పరిశీలించారు. సాయంత్రం సమయంలో విజిబుల్ పోలీసింగ్ చేయాలని, ట్రాఫిక్ పోలీసులతో కలిసి డ్యూటీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ప్రతిరోజు రౌడీ షీటర్ల, సస్పెక్ట్ కలిగిన వారిపై ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకొని వారి కదలికలపై నిఘా ఉంచాలని, రాత్రి సమ యంలో నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బంది స్టేషన్ పరిధిలో ఉన్న ముందస్తు సమా చారం తెలుసుకొని శాంతి భద్రతలను అదుపులో ఉండేందుకు సిబ్బంది అప్ర మత్తంగా ఉం డాలని స్థానిక సిఐ ను ఆదే శించారు. సిఐ రాజశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సి ఐ నరసింహరావు, స్టేషన్ ఎస్‌ఐలు విజయ్ కుమార్, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్.1 రద్దుకు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్1ను తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కే చర్యను చేపట్టిందని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు విమ ర్శించారు. జీవో నెంబర్ 1ను రద్దు కోరుతూ గురువారం నిరసన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి 1861 చట్టాన్ని, కార్మిక ప్రజాహక్కుల్ని నడిరోడ్డు మీద చెప్పు కోవడానికి వీలు లేకుండా అరెస్టులు చేయడానికి వెలుగులోకి తెచ్చిందని ఆయన అన్నారు. దీనిని ప్రజలు ఖండించాలని కోరారు. ఉద్యోగ,కార్మిక, రైతుల, ప్రజా హక్కులను దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి, ప్రతి పార్టీకి స్వేచ్ఛ స్వాతంత్రం ఎంతో అవసరమన్నారు. నిరసనలో చెన్నకేశవరావు, బి.విశ్వనాథం, బి .రామకృష్ణ, సాంబయ్య,సిపిఐ పెదకూరపాడు టౌన్ కార్యదర్శి పరగటి రాజు, సిపిఎం నాయకులు సయ్యద్ మహమ్మద్ అలీ, ఎస్ కె కరిముల్లా, ఎం.సుబ్రహ్మణ్యం, కె.పాములు, పిచ్చియ్య పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే రౌడీషీట్

ప్రజాశక్తి - నరసరావుపేట

సంక్రాంతి రానున్న నేపథ్యంలో పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని కోడిపందేల నిర్వా హకులపై ప్రత్యేక నిఘా పెట్టామని డీఎస్పీ చిన్న విజయభాస్కరరావు అన్నారు. పందెం కోళ్లు పెంచినా, క్రయవిక్రయాలు జరిపినా, కోడి కత్తి తయారు చేసినా, పందేలు నిర్వహించినా రౌడీ షీట్ ఓపెన్ చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. గతంలో కోడి పందేలు నిర్వహిస్తూ పట్టుబడిన పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారితో స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం సమావేశమై కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కోడి పందేలు, ఇతర జూదాల వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఆర్థికంగా కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసే వీటి జోలికి వెళ్లొద్దని సూచించారు. సమావేశంలో రూరల్ సిఐ భక్తవత్సలరెడ్డి, ఎస్‌ఐ ఇ.బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో 8300 కొత్త పెన్షన్లు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలోని నిరుపేద అవ్వ, తాతలకు, వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హత నిబంధనలను సడలించి వైఎస్‌ఆర్ పెన్షన్ కానుకను అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల వైఎస్సార్ ఫించన్ కానుక పెంపుదల వారోత్సవాల సభలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నగర మేయరు కావటి శివనాగమనోహరనాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగర కమిషనర్ కీర్తీ చేకూరితో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 8300 పింఛన్లు మంజూరు చేశామని, వీటిని కలుపుకొని 2.65 లక్షల మందికి ప్రతి నెలా రూ.79.50 కోట్లు పెన్షన్ అందిచడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజ, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, డి.ఆర్.డి.ఎ. పీడీ. హరిహరనాద్, మెప్మా పీడీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8వ తేదీన గ్రూప్-1 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

కుమారరాజుతో కలిసి కలెక్టర్ గురువారం సమావేశమయ్యారు. 8న ఉదయం 10 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకూ పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలన్నారు. ఉదయం 9.45 వరకూ, మధ్యాహ్నం 1.45 వరకు మాత్రమే గ్రేస్ పీరియడ్ ఉంటుందని, అది దాటితే ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఫొటో ఐడెంటిటీ కలిగిన పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటర్ ఐడి, ఆధార్ కార్డు, గవర్నమెంట్ ఎంప్లాయ్ ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్ కార్డులలో ఏదైనా ఒకటి ఒరిజనల్ తప్పక తీసుకురావాల్సి ఉంటుందని అన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు అనుమతి లేదన్నారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాల్లో 12,242 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, ఆర్‌డిఒ ప్రభాకరరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏఎన్‌యుకు ఆసియా హరిత యూనివర్సిటీల ర్యాంకు

ప్రజాశక్తి-ఏఎన్‌యు

యూనివర్సిట ఆఫ్ ఇండోనేషియా గత నెలలో ప్రపంచ స్థాయిలోని విశ్వవిద్యాలయాలకు హరిత విశ్వవిద్యాలయాల ర్యాంకులను ప్రకటించిన విష యం విదితమే. ఇందులో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ప్రపంచస్థాయిలో 246వ ర్యాంకును కైవసం చేసుకోగా, ప్రస్తుతం ప్రకటించిన ఆసియా విశ్వ విద్యాలయాల ర్యాంకులతో పాటు 10 వివిధ రకాల కేటగిరి లోనూ ర్యాంకులను ఇచ్చింది. ఈ ర్యాంకుల ఆధారంగా ఏఎన్ యు ఆసియా ర్యాం కుల్లో 123వ ర్యాంకును సాధించింది.మౌలిక సదు పాయాలు, ఎనర్జీ క్లైమేట్, వేస్ట్ ట్రీట్మెంట,రీసైక్లింగ్, నీటి వినియోగం, రవాణా, బోధన, పరిశోధన రంగాలలో ఏఎస్ యు సాధించిన ర్యాంకులను వెల్లడించింది. ఈ సందర్భంగా విసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరి కృషితో వర్సిటీ విజ యాలు సాధిస్తోందన్నారు. వర్సిటీ ప్రాంగణాన్ని అందరు స్వచ్ఛత, పరిశుభ్రత నియమాలు పాటించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులకు, ఉద్యోగులకు అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణలు ర్యాంకుల విభాగం కోఆర్డి నేటర్ నాగకిషోర్‌ను అభినం దించారు. వర్సిటీ సాధించిన ర్యాంకు పట్ల అధికారులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వర్సిటీ అతిథి అధ్యాపకుల వేతనాల పెంపుదల

వర్సిటీలో బోధకులుగా విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులకు వేతనాలు పెరిగాయి. పెరిగిన వేతనాలపై వారు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రూ.15 వేలు మాత్రమే వేతనాలు వచ్చేవి. వాటిని రూ.30 వేలకు పెంచి ఈ ఏడాది మొదటి నెలనుంచే పెరిగిన వేతనాలు తీసుకునే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధ వారం అతిథి అధ్యాపకుల నెల వేతనం రూ.30వేలు వారి బ్యాంకు ఖాతా ల్లోకి జమ చేయబడ్డాయి. ఈ సందర్భంగా వర్సిటీలోని సుమారు 50 మంది అతిథి అధ్యాపకులు సీఎం చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు.

వర్సిటీ మెయిన్ గేట్ వద్ద వీరందరూ సమావేశమై హర్షం వ్యక్తం చేశారు. వైస్- ఛాన్సలర్ ఆచార్య రాజశేఖరకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, వేతనాల పెంపునకు సహకరించిన రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, పాలకుమండలి సభ్యులకు కృత జ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్య తలను పాటిస్తూ వర్సిటీ సర్వతోముఖాభి వృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. డాక్టర్ వసంతరావు, డా.రాజశేఖర్, డా.ముక్కంటి, డా.బాబు, డా.సుభాషిణి, డా. మంజుల, డా.యశ్వంత్ రెడ్డి, డా. ఆశీరత్నం, డా.శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

పసుపులేరు బ్రిడ్జి వద్ద చోటుచేసుకున్న ప్రమాదంలో లారీ ,బస్సు , ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులు

చింతలపూడి గ్రామ వద్ద జరిగిన న్రపమాదంలో మృతులు గోపి, సందీప్

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి-వినుకొండ

ఆర్టీసీ బస్సు; లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఏడుగురికి గాయాలైన సంఘటన పట్టణంలోని మార్కాపురం రోడ్డు పసుపులేరు బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన తిరువాయి పాటి మాలయాద్రి (50), బత్తిన పున్నారావు ఇరువురు ద్విచక్ర వాహనంపై వినుకొండ నుండి స్వగ్రామమైన చింతలచెరువు గ్రామానికి వెళుతుండగా పసుపులేరు బ్రిడ్జి పై నరసరావుపేట నుండి ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం ఎడ్లువారిపాలెంకు వెళుతున్న ఎరువుల లారీ రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మాలయాద్రి లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బత్తిన పున్నారావు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. త్రిపురాంతకం మండలం ఐటివరం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ వెంకటయ్య (లారీ క్లీనర్), ఎండ్లు వారి పాలెం గ్రామానికి చెందిన వల్లెం సుబ్బారావు, కల్లకుంట ప్రసాద్‌లు , ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న జే. వెంకట్రావు, వెంకటేశ్వర్లు తో పాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 ద్వారా వినుకొండ ప్రభుత్వ వైద్యశాల తరలించారు. ఓసమాచారం తెలుసుకున్న వినుకొండ పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇరువురి సంతానం కలరు.మృతుడు మాలయాద్రి చింతలచెరువు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ అవసరాల నిమిత్తం వినకొండకు వచ్చి తిరిగి వెళుతూ ముండ్లమూరు బస్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉండగా అదే గ్రామానికి చెందిన పున్నారావు ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతూ మాలయాద్రిని ఎక్కించుకు వెళుతుండగా రోడ్డు ప్రమాదం సంభవించింది. రెండు కిలోమీటర్ల వరకు వాహనాల రాకపోకలు నలిచిపోయాయి. వినుకొండ పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు సిబ్బందితో కలిసి సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. లారీ ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొని రెండు వాహనాలు భారీగా దెబ్బ తిన్నాయి.లారీ, బస్సును వెనక్కి లాగించి పక్కకు చేర్చారు. అడ్డుగా ఉన్న లారీని, మృతదేహాన్ని వెలికి తీసేందుకు వినుకొండ నుంచి క్రేన్‌ను పిలిపించి లారీని తీయించారు. సుమారు రెండు గంటల పాటు ఇరువైపులా వాహన రాకపోకలు స్తంభించాయి.

ద్విచక్ర వాహనాలు ఢీ ఇద్దరు మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మృతులు బాపట్ల జిల్లా కంకడగుంటపాలెంకు చెందిన నక్కల.గోపి, (29) తండ్రి శివాజీ, పొన్నూరు మండలంలో మాచవరానికి చెందిన సందీప్,(18)సం,తండ్రి శ్యామ్ రాజ్‌లుగా గుర్తించారు. అభిషేక్ పాల్, కగ్గా శ్రీనివాసరావు కు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పొన్నూరు రూరల్ ఎస్ఐ భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐజక్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-తెనాలి:

పూర్తి జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి పినపాటి ఐజక్ అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక పినపాడులోని రాక్ గాస్పల్ చర్చి ఆవరణలో

మాట్లాడుతున్న బిషప్ జాన్‌పాల్ తదితరులు

గురువారం రాత్రి టౌన్ పాస్టర్స్ గాస్పల్ వర్కర్స్ అసోయేషన్ అధ్యక్షులు బిషప్ పినపాటి జాన్‌పాల్ అధ్యక్షత జరిగిన దైవజనులు ఐజక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఐజక్ దైవ సేవతోపాటు, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తన్నారు. పేదలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, చిన్నారుల సేవలో ఆయన తరించారని, పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన చేసిన సేవలు గొప్పవన్నారు. ప్రేమ, కరుణ, సమాధానం, శాంతిని మూర్తీభవించిన మంచి మనిషి ఐజక్ అని పేర్కొన్నారు. అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దైవజనులు ఇమ్మానుయేలు దాస్, చిలకా జాన్‌ప్రసాద్, ఆనందన్న, పాముల పరంజ్యోతి, యోబు, అబ్రహాం, పి.రంగారావు, యోహాను, మోషే, భాస్కరరావు, జయరాజ్, శ్రీనివాసరావు, ఐదారావ్ పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	51,609
మిర్చి ఎగుమతి	:	49,564
మిర్చి నిల్వ	:	15,360

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10000 - 26000
నెం.5	18000 - 24000
273	10000 - 24000
341	10000 - 26800
4884	15500 - 21500
సూపర్-10	15000 - 23200
నాన్ ఎసి	
తేజ	9500 - 24000
బడిగి	11000 - 27000
దేవనూరు డీలక్స్	12600 - 27000
తాలుకాయలు	4,500 - 14,000
ఎసి	
334	12500 - 22000
273	21000 - 21000
341	23000- 23000
తేజ	11000 - 21000
బడిగి	20000 - 20000
తాలుకాయలు	5,000 - 12,000

ఇంటి పెరటిలోనే ఆకుకూరలు పెంచుకోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఇంటి పెరటిలోనే ఆకు కూరలు , కూరగాలు పెంచుకోని ఎటువంటి రసాయానాలు లేకుండా ప్రకతి వ్యవసాయం చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని గుంటూరు జిల్లా అడిషనల్ డిపిఎం జానకమ్మ పొదుపు అన్నారు. గురువారం ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మండల సమైక్య కార్యాలయంలో పొదుపు సంఘాలతో ఆమె సమావేశం మాట్లాడారు ప్రస్తుత పరిస్థితులలో రసాయనిక పురుగు మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి కూరగాయాలు, ఆకుకూరలు పండించవచ్చని ఆమె అన్నారు. తద్వారా ఎటువంటి జబ్బులు రాకుండ మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల యాంకర్ కే శ్రీదేవి, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో చోటు గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నర్సరావుపేట లింగంగుంట్ల అగ్రాహరంకు చెందిన సురేఖ (35) , నందిగామ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సురేష్ తో 14 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అత్తా కోడళ్ళు మధ్య నేలకోన్న వివాదం నేపథ్యంలో సురేఖ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ సంఘటనా స్థలాన్ని సందర్శించి పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి సోదరుడు కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

ప్రజాశక్తి-తాడేపల్లి

వికలాంగులు సదరం సర్టిఫికెట్లు పొందేందుకు నేటి నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. రాష్ట్రంలో 171 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆర్థోపెడిక్, మానసిక, కంటి, ఇఎన్‌టి వైద్య పరీక్షలు నిర్వహించుకునే వికలాంగులకు జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి స్లాట్ బుకింగ్‌ను సచివాలయాల్లో అందుబాటులోకి వచ్చింది. స్లాట్ బుక్ చేసుకున్న వారు నిర్ధేశించిన ఆసుపత్రులకు కేటాయించిన సమాయానికి వెళ్లాల్సి ఉంటుంది. వైద్య పరీక్షల అనంతరం అర్హులైన వారికి సచివాలయాల్లో సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయనున్నారు.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:73 /2022

Between:

తియ్యగూర శ్రీనివాస రెడ్డి ...వాది

మరియు

తమ్మా వెంకట రెడ్డి వగైరాలు ...ప్రతివాదులు

టు,

D-4: కేతిరెడ్డి కామేశ్వర రెడ్డి, తండ్రి.కాశి రెడ్డి, నివాస డోర్ నెం: 61-9-477 (పాత డోర్ నెం:16-17-100) వార్డు నెం:16, సత్యనారాయణ స్వామీ గుడి వీధి, పాత గుంటూరు, గుంటూరు-522001

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 24-01-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:24-01-2023

సానికొమ్ము శ్రీనివాస రెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

ప్రకటన

నా క్లయింటు TATA Capital Financial Services Limited (TCFSL), విజయవాడ, రిప్రజెంటెడ్ బై మేనేజర్ వారి సంజాయిషి పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొప్పురావూరి శివశంకరరావు గారి ది.13-03-2013న శ్రీ సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.1116/2013రు మరియు ది.10-10-2011న శ్రీ సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.8853/2011రు గా రిజిష్టర్డ్ కాబడిన విక్రయ దస్తావేజులు రీత్యా క్రయం పొంది తదాది షెడ్యూలు ఆస్తిని సర్వ, సంపూర్ణ, స్వాధీన, హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. దరిమిలా సదరాస్తిలో నుంచి చ.గ.166.0లు స్థిరాస్తి నివేశన స్థలమును ది.01-07-2013న శ్రీ సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.3492/2013రు రీత్యా పొదిలి పుల్లారావు గారికి విక్రయం చేసియున్నారు. ప్రస్తుతము ఈ దిగువ షెడ్యూలు దాఖలా మొత్తము స్థలము చ.గ.1935.0 లలో మిగిలియున్న చ.గ.1769.0లు స్థలమును కొప్పురావూరి శివశంకరరావు గారు వారి యొక్క సర్వ, సంపూర్ణ, స్వాధీన, హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు.

కాగా షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన కల్లూరి అన్నపూర్ణమ్మ గారు ది.24-08-1997న వ్రాయించిన అన్-రిజిష్టర్డు వీలునామా పోయినదని తెలుపుచున్నారు.

యిట్టిస్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొప్పురావూరి శివశంకరరావు గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుటకు కొరకు TATA Capital Financial Services Limited (TCFSL), విజయవాడ వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్తి పై గాని, సదరు పైన తెలిపిన లింకు దస్తావేజుపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరి ఏవిధమైన అభ్యంతరములు గాని, ఉన్న యెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07రోజుల లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములుగాని రాని యెడల, షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆ దర్మిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములు గానీ, చట్టపరంగా బైండు చేయజాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ, ఇందుమూలముగా తెలియచేయటమైనది.

షెడ్యూలు

ఏ-షెడ్యూలు(దస్తావేజునెం.1116/2013):

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామ పంచాయితీ, మాదల గ్రామ డి.నెం.324-1రు దాఖలా చ.గ.283.0లు స్తిరాస్తికి హద్దులు.

తూర్పు: కొప్పురావూరి శివశంకరరావు గారి ఆస్తి అ.56.6లు దక్షిణం: కొప్పురావూరి శివశంకరరావు ఆస్తి అ.52.6లు పడమర: సర్కారు బజారు అ.46.6లు ఉత్తరం: రావిపాటి మాణిక్యమ్మ గారి ఆస్తి అ.46.6లు

బి-షెడ్యూలు (దస్తావేజు నెం.8853/2011):

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామ పంచాయితీ, మాదల గ్రామ డి.నెం.324-1రు దాఖలా చ.గ.98.0లు స్తిరాస్తికి హద్దులు.

తూర్పు: 2వ అయిటం ఆస్తి 25లింకులు దక్షిణం: పొదిలి పుల్లారావు గారి ఆస్తి 81లింకులు పడమర: సర్కారు బజారు 25లింకులు ఉత్తరం: నెలకుదిటి వీర రాఘవయ్య వగైరాల ఆస్తి 81లింకులు

2వ అయిటం: గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామ పంచాయితీ, మాదల గ్రామ డి.నెం.324-1రు దాఖలా చ.గ.1554.0లు స్తిరాస్తికి హద్దులు.

తూర్పు: పంటకాలువ 151లింకులు దక్షిణం: పొదిలి పుల్లారావు గారి ఆస్తి 252లింకులు పడమర: 1వ అయిటం ఆస్తి కొంత, నెలకుదిటి వీర రాఘవయ్య వగైరాల ఆస్తి కొంత 117లింకులు

ఉత్తరం: రావిపాటి సీతారామయ్య వగైరాల ఆస్తి 227లింకులు

ఆర్.కృష్ణ, అడ్వకేట్
డోర్ నెం.30-22-69, ఏలూరు రోడ్డు,
విజయవాడ, ఫోన్:9885942416.

ప్రజాస్వామ్య హక్కులను హరించేలా జీవో

వినుకొండలో జీవో ప్రతులు దహనం చేస్తున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

ప్రజాస్వామ్య హక్కులను హరించేలా వైసిపి ప్రభుత్వం జీవో తెచ్చిందని టిడిపి శ్రేణులు మండిపడ్డాయి. నిరంకుశంగా వ్యవహరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఈ సారి ప్రజలు గద్దె దింపడం ఖాయమని పలువురు నాయకులు అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవోకు, కుప్పంలో చంద్రబాబును అడ్డుకోవడానికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా గురువారం ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా **వినుకొండలో** టిడిపి పట్టణ అధ్యక్షులు పివి సురేష్‌బాబు అధ్యక్షతన కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదగా శివయ్య స్తూపం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రశ్నించేందుకు వీలు లేకుండా భావ పర్యటన స్వేచ్ఛను నొక్కుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. సభలు, రోడ్‌షోలు, సమావేశాలు జరగకుండా అడ్డుకునేందుకు రాత్రికిరాత్రి జీవోను తెచ్చారని విమర్శించారు. ఇదిలా ఉండగా జీవో ప్రతులను దహనం చేసే సందర్భంలో అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా తోపులాట తలెత్తింది. కార్యక్రమంలో నాయకులు ఎన్.రామకోటేశ్వరరావు, పి.సైదారావు, షమీంఖాన్, ఎం.మురళీకృష్ణ, పి.నాగేశ్వరరావు, జానీబాష, ఎం.ఆంజనేయులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **పిడుగురాళ్లలో** మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. టిడిపి కార్యాలయం నుండి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనతోపాటు తహశీల్దార్ చక్రవర్తికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపికి, చంద్రబాబుకు పెరుగుతున్న జనాదారణను తట్టుకోలేక సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి భయం పట్టుకుందని విమర్శించారు. నిరసనకు సమయత్తం అవ్వగా పోలీసులు అడ్డుకోని నోటీసులు ఇవ్వండం దారుణమన్నారు. నిరసనలు తెలిపే హక్కు లేదా? ప్రశ్నించారు. ఈ నెల 27 నుండి నారా లోకేష్ నిర్వహించే యువగళం పాదయాత్రను అడ్డుకోవడానపికే జీవో 1ని తెచ్చారని, అయినా ఆపబోమని చెప్పారు. **మాచవరం** బస్టాండ్ సెంటర్లో టిడిపి శ్రేణులు ర్యాలీ చేశాయి. మండల కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేసి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లారు. అక్కడ కొద్దిసేపు ధర్నాచేసి తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ఎం.మల్లయ్య, కె.కృష్ణ, ఖాజామొహిద్దిన్, ఎ.స్వామి, శౌరిబాబు, నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. **సత్తెనపల్లిలో** జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఒక ప్రకటన జారీ చేశారు. రాజకీయ పక్షాల గొంతు నొక్కేందుకే వైసిపి ప్రభుత్వం జీవోను తెచ్చిందని విమర్శించారు. జీవోను ఉపసంహరించకుంటే ఉధృత ఆందోళనలు తప్పవని పేర్కొన్నారు. **చిలకలూరిపేటలో** ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీనునాయక్ విలేకర్లతో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు.

పిడుగురాళ్లలో నిరసన ప్రదర్శనలో యరపతినేని శ్రీనివాస్

యడ్లపాడుకు నేడు వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - యడ్లపాడు

తెగుళ్ల బారిన పడిన మిర్చి పైరును శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పరిశీలిస్తుందని రైతు సంఘం నాయకులు కె.రామారావు, పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎన్.కాళిదాసు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. మిర్చిలో ఇప్పటికే తీవ్రమైన తెగుళ్లు ప్రబలుతున్నాయని, నల్ల తామర ప్రమాదబరితంగా మారి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తలు శుక్రవారం ఉదయం 10 గంటలకు వచ్చి పొలాలను పరిశీలించడంతోపాటు రైతులకు సూచనలివ్వనున్నారని తెలిపారు. వైఎస్‌ఆర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ శిరీష, బెంగుళూరు నుండి వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలనకు రానుందని, యడ్లపాడు–తిమ్మాపురం హైవే మార్గంలోని నక్కవాగు, ఉప్పువాగు మధ్య మిర్చి పొలాలను వీరు పరిశీలిస్తారని తెలిపారు. రైతులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు తెలుసుకోవాలని, పంటను కాపాడుకోవాలని కోరారు.

మహిళా ఓటర్లే అధికం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల అధికారులు గురువారం విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ప్రకారం సత్తెనపల్లి నియోజకవర్గంలో మహిళా ఓటర్లు గణనీయంగా పెరిగారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 230684 మంది ఉండగా వీరిలో మహిళలు 117648 మంది, పురుషులు 113018 ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 4630 మంది అధికంగా ఉన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలంలో 58691 మంది ఓటర్లుండగా పట్టణంలో 46171 మంది ఉన్నారు. రాజుపాలెం 40529, నకరికల్లు 50921, ముప్పాళ్ల మండలంలో 34302 మంది ఓటర్లుగా నమోదయ్యారు. నియోజకవర్గంలో సత్తెనపల్లి రూరల్ మండలం 58691 మంది ఓటర్లతో మొదటి స్థానంలో, నకరికల్లు మండలం 50921 మంది ఓటర్లతో రెండో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు వివరాలను తహశీల్దార్ కె.నగేష్ వెల్లడించారు.

అరటి తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త ఆర్.నాగలక్ష్మి, తదితరులు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-ఈపూరు : సమగ్ర సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులతో అరటి పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని లాంఫాం శాస్త్రవేత్త ఆర్.నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ఇనిమెళ్ల, అంగలూరు గ్రామాల్లో సాగుచేసిన అరటి తోటలను గురువారం ఆమె పరిశీలించారు. సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు వినియోగించాల్సిన తీరును రైతులకు వివరించారు. పరిశీలనలో మండల ఉద్యాన శాఖాధికారి దాసరి నవీన్‌కుమార్, వ్యవసాయ,ఉద్యాన శాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

రబీలో సాగుపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-బెల్లంకొండ : రబీలో సాగుచేసే వరి, మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులపై చంద్రాజుపాలెంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణిచ్చారు. చదరపు మీటరులో 44 నారు కుదుళు ఉండేలా నాటుకోవాలని, 2 మీటర్లకు 30 సెంటమీటర్ల దారులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఎరువుల వినియోగంపైనా అవగాహన కల్పించారు. అనంతరం వరి నారు మళ్లను సందర్శించారు. సర్పంచ్ కరీముల్లా బాబోజి, డిపిడి పి.రామాంజనేయులు, ఎడిఎ వి.హనుమంతరావు, ఏవో కృష్ణయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ తురక ఏడుకొండలు, గ్రామ ఉద్యాన సహాయకులు డి.రజని పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ పిడుగురాళ్ల మండల నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.వంశీ, ఎస్.లక్ష్మణ్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పిడుగురాళ్ల మండల సమావేశం స్థానిక కన్నెగంటి హనుమంతు భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందినితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వంశీ, ఎస్.లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా లతీఫ్, ఎం.రాము, సహాయ కార్యదర్శులుగా సిహెచ్.మనోజ్, బి.వరుణ్ ఎన్నికయ్యారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్ మాట్లాడుతూ మండలంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. విద్యార్థులు విద్యా సంస్థలకు వెళ్లడానికి అవసరమైన బస్సులు, హాస్టళ్లలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడి పరిష్కారానికి కృషి చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతం విద్యారంగంలో ముందుండాలంటే మహిళా జూనియర్, డిగ్రీ కాలేజీలు అవసరమని, ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాలు చేయాల్సి ఉందని అన్నారు. అందుకోసం నూతన కమిటీ పోరాడాలని పిలుపునిచ్చారు.

కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

కొండ ప్రాంతాలను పరిశీలించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

వచ్చే నెల 18వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. కోటప్పకొండ ప్రాంతంలో గురువారం పర్యటించిన ఎస్పీ కొండ పరిసరాలను, సందర్శకులు వచ్చిపోయే మార్గాలను, ప్రభలు వచ్చే, నిలిపే ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగినంత మంది పోలీసులతో బందోబస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తిరునాళ్లకు రాష్ట్రం నలుమూలల నుండి సందర్శకులు భారీగా వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా, ప్రధానంగా ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చూస్తామని చెప్పారు. ఇందుకుగాను ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటామని చెప్పారు. కొండకు వెళ్లే మార్గాల్లో అడ్డంకులు లేకుండా రోడ్ల మరమ్మతులు, విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.బిందుమాధవ్, జిల్లా అదనపు ఎస్పీ (ఎఆర్) రామచంద్రరాజు, నరసరావుపేట డీఎస్పీ విజయభాస్కర్, ఎఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, ఎస్‌బి సిఐ ప్రభాకర్, నరసరావుపేట రూరల్ సిఐ భక్తవత్సలరెడ్డి, చిలకలూరిపేట రూరల్ సిఐ అచ్చయ్య, ఎస్ఐ బాలనాగిరెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

ఏర్పాట్లపై పోలీసుల అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ

విజయభాస్కర్‌రెడ్డికి శుభాకాంక్షతు తెలుపుతున్న నాయకులు

రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులుగా కళ్లం విజయభాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : మండలంలోని కొమెరపూడికి చెందిన మాజీ ఎంపిటిసి, వైసిపి యువజన నాయకులు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన నివాసంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైసిపి రూరల్ మండలం కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, ఇన్‌ఛార్జి ఎడిఎ ఎస్.శ్రీధర్‌రెడ్డి, రాజుపాలెం మండలం అభివృద్ధి కమిటీ చైర్మన్ సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు ఎ.వీరంజనేయులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు 'కోనాక్ డయాగ్నస్టిక్' షుగర్, రక్త పరీక్షలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి : స్థానిక ఎన్జీవో హోం సెంటర్లో నూతనంగా ప్రారంభించిన కొనాక్ డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో 130 మంది మున్సిపల్ కార్మికులకు ఉచిత షుగర్ రక్త పరీక్షలు గురువారం నిర్వహించారు. మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పార్థసారథి, కొనాక్ దయాగ్నస్టిక్ సెంటర్ ల్యాబ్ ఇన్‌ఛార్జి నయీమ్, ల్యాబ్ టెక్నీషియన్ రామాంజనేయులు, బాజీ పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న ఆస్పత్రి బృందం

సంక్షేమ పథకాల్లో కోత విధిస్తే ఉద్యమిస్తాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో కోత విధిస్తే ఉద్యమిస్తామని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు అన్నారు. గురువారం బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ విస్తత సమావేశంలో బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షలో కోత విధించటానికి రకరకాల కారణాలతో ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రంలో బి.జె.పి అధికారంలో వచ్చాక పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, నిత్యజీవితావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, విభజన చట్టంలోని హామీలు అమలు, రాజధాని అభివద్ధికి నిధులు, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు మంజూరు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలనే అమలు జరుపుతుందన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ సరైన కారణాలు లేకుండా సామాజిక పెన్షన్లు రద్దు చేస్తే ఉద్యమిస్తామన్నారు. 10వేల మందికి పెన్షన్లు రద్దు చేస్తున్నట్లు జిల్లాలో నోటీసులు జారీ చేయడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలపై నిర్భధం విధించడానికే జి.ఓ 1 తీసుకొచ్చిందన్నారు. ఈ జి.ఓని వెంటనే ఉపసంహారిచుకోవాలన్నారు. టిడ్కో గహాలను లబ్ధిదారులకు మంజూరు చేయాలని, జగనన్న కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మజూరు చేయాలని కోరారు. పట్టణాలలో చెత్త పన్ను వసూళ్ళ నిలిపివేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి, కె.నళీనికాంత్, ఎన్. భావన్నారాయణ, ఎస్.ఎస్.చెంగయ్య, ఎమ్.రవి, సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్, జె.వి.రాఘవులు, బి.కొటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

:మాట్లాడుతున్న బాబురావు , పక్కన పాశం రామరావు, ఈమని అప్పారావు

చంద్రబాబు, పవన్‌ను ప్రజలు నమ్మరు

రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రహదారులపై బహిరంగ సభలు నిర్వహించడం సరికాదని, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు సృష్టించడం, తొక్కిసలాటకు అవకాశం కల్పించిన ఘటనల వల్లే ప్రజా భద్రత కోసం జివో నెంబరు ఒకటిని ప్రభుత్వం తీసుకువచ్చిందని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరులోని వల్లూరివారితోట పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు తన స్వార్ధ రాజకీయం కోసం ప్రజలలో విధ్వంస అలజడలు సష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకవైపు ప్రాణాలు పోతుంటే ప్రశ్నించాల్సిన పవన్ కళ్యాణ్ ఏదో సవితి తల్లి ప్రేమను ఒలిక పోసినట్లు ఉత్తరాలు రాయడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు రావని జోస్యం చెప్పారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలయికను ప్రజలు హర్షించరని, వారిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తెలిపారు. వైసిపికి తమ పార్టీ మద్ధతు ఇస్తుందన్నారు. గత మూడున్నర ఏళ్లుగా బడుగు, బలహీన వర్గాలకు అమలు అవుతున్న సంక్షేమ పథకాలు గత టిడిపి ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదన్నారు.

చదువుచెప్పని టీచర్ మాకొద్దు

పాఠశాల ముందు పేరెంట్స్ కమిటీ ఆందోళన

మద్దతు తెలిపిన వార్డు కౌన్సిలర్ - టీచర్‌ని డిఇఒకు సరెండర్ చేసిన ఎంఇఒ

పాఠశాల ముందు దర్నా చేస్తున్న పేరెంట్స్ కమిటీ, కౌన్సిలర్

ప్రజాశక్తి-తెనాలి : పాఠాలు చెప్పని పంతులమ్మను తొలగించాలంటూ పేరెంట్స్ కమిటీ, సంబంధిత వార్డు కౌన్సిలర్ పాఠశాల ముందు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈవో అక్కడకు చేరుకుని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయినిని డీఈవోకు సరెండర్ చేస్తున్నట్లు ప్రకటించారు. పట్టణంలోని ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ వద్ద గురువారం జరిగిన ఆందోళన వివరాలిలా ఉన్నాయి. వార్డు కౌన్సిలర్ సురేంద్ర, పేరెంట్స్ కమిటీ బృందం వెల్లడించిన వివరాల ప్రకారం హైస్కూల్‌లో క్రాఫ్ట్ టీచర్‌గా విజయలక్ష్మి ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. పాఠశాల్లో ఆరు కుట్టు మిషన్లు ఉన్నా, విద్యార్థులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదన్నారు. పైగా పాఠశాల్లో ఉన్న సమయమంతా మొబైల్‌లో వీడియో కాల్స్‌లో ఉండేవారని ఆరోపించారు. పేరెంట్స్ కమిటీ, పేరెంట్స్, వార్డు కౌన్సిలర్ గెడ్డటి సురేంద్ర పలుమార్లు హెచ్చరించినా ఆమె ప్రవర్తన మార్చుకోలేదు. ఇదే విషయాన్ని మండల విద్యాధికారి, జిల్లా ఉపవిద్యాధికారి, జిల్లా విధ్యాధికారి, కలెక్టర్ స్పందనలో పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని, ఫలితంగానే ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ప్రశ్నించిన వారిని బయటి వ్యక్తులతో బెదిరించే ప్రయత్నం చేశారని, ఆమెకు హిందీ ఉపాధ్యాయిని సహకరించినట్లు ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఎంఇఒ పాఠశాలకు చేరుకుని విషయాన్ని డిఇఒకు తెలిపారు. ఆమె సూచనల మేరకు క్రాఫ్ట్ టీచర్ విజయలక్ష్మిని పోస్టుతో సహా డీఈవోకు సరెండర్ చేస్తున్నామని, హిందీ ఉపాధ్యాయిని పట్టణంలోని మున్సిపల్ బారుల ఉన్నత పాఠశాలకు సర్దుబాటు చేసినట్లు ఘటనకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. ఆందోళనలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజు, మట్లపూడి రాజేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈనెల 11, 12 తేదీల్లో పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు తెలిపారు. సంక్రాంతి సంబరాల నిర్వహణపై యన్‌టిఆర్ స్టేడియంలోని వివిధ విభాగాల కోచ్‌లతో గురువారం మేయర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొనే విద్యార్థుల వివరాలు 9వ తేదీ నాటికి సేకరించి 11, 12 తేదీల్లో పోటీలు నిర్వహించాలని, 16వ తేదీన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. కావున అధికారులు, పి.ఈ.టీలు, అధికారులు బందాలుగా ఏర్పడి, క్రీడల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిఎంసి ఈ.ఈ సుందర రామిరెడ్డి, డిఈఈలు, ఏఈ, పిఈటీలు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

కిట్స్ విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీల్లో బహుమతి

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జెఎన్‌టియు కాకినాడ, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఫెయిర్ కన్సలేషన్ బహుమతి సాధించారని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు

పేదల పక్షపాతి ప్రజాశక్తి

కేలెండర్ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి

ప్రజాశక్తి - గుంటూరు

ప్రజాశక్తి ప్రచురించిన కేలెండర్‌ను గురువారం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గుంటూరులోని తన నివాసములో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజాశక్తి నిత్యం కార్మికులు, బడుగు బలహీన వర్గాల పక్షాన నికరంగా నిలబడి ఏకైక పత్రిక అని కొనియాడారు కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా, సిటి ఇంచార్జ్ చొక్కా శంకర్రావు, కానాల సుధీర్, జిల్లా ప్రతినిధి ఎవిడి శర్మ, హనీఫ్ పాల్గొన్నారు.

కేలెండర్ ఆవిష్కరిస్తున్న కొమ్మాలపాటి తదితరులు

రేపు జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

7వ తేదీన జూనియర్ సివిల్ జడ్జీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఆన్లైన్ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతుందని, 9.45 గంటలకు ప్రధాన ద్వారం మూసివేయ బడుతుందని, ఆ లోపల అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించడం జరగదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.బి.ఎస్.బి.జి. పార్థసారథి పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 31 జూనియర్ సివిల్ జడ్జీ పోస్టులకుగాను మూడు కేంద్రాలలో 791 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. చల్లావారిపాలెం, అయాన్ డిజిటల్ జోన్‌లో 250 మంది, బాలాజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంలో 291 మంది, యూనివర్శిల్ కాలేజీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కేంద్రంలో 250 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఐడి ప్రూఫ్ గా అడ్వకేట్ ఐడి కార్డు, ఓటరు ఐడి, గవర్నమెంట్ ఐడి, ఆధార్, పాస్ పోర్టు ఐడి లలో ఏదైనా ఒకటి ఒరిజనల్ తీసుకురావాలన్నారు. హాల్ టికెట్‌లో ఫోటో లేక పోయినా, ఫోటో క్లారిటీ లేకపోయినా మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలపై గెజిటెడ్ ఆఫీసర్ చేత ధ్రువీకరణ చేయించి తీసుకు రావాలని, ఎట్టి పరిస్తితుల్లో సెల్ ఫోన్లు అనుమతించ బడవని, అభ్యర్థులు సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

ఒప్పంద పత్రాన్ని మార్చుకుంటున్న ప్రతినిధులు

సూట్స్‌కేర్‌తో నర్సరావుపేట ఫార్మసీ కాలేజీ ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

సూట్స్ కేర్ నెట్వర్క్‌తో నరసరావుపేట ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్సెస్ హెల్త్ పార్టనర్‌గా ఒప్పందం కుదుర్చుకోవటం చాలా సంతోషంగా ఉందని కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఎన్. సురేష్ కుమార్ అన్నారు. దేశంలో తక్కువ ధరకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావటానికి డాక్టర్ సోమ శేఖర్ రెడ్డి 9 ఏళ్ల క్రితం సూట్స్ కేర్ నెట్‌వర్క్‌ను స్థాపించి, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. నరసరావుపేట ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, నరసరావుపేట హెల్త్ పార్టనర్ భాగస్వామ్యంతో కాలేజ్ విద్యార్థులకు వైద్యపరమైన సేవలతో పాటు కాలేజీలో అవగాహన కార్యక్రమాల నిర్వహణ, నెలకు ఒకసారి మెడికల్ క్యాంప్ నిర్వహించటమే కాకుండా విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలను సూట్స్ కేర్ నెట్వర్క్ అందిస్తుందని సూట్స్ కేర్ నెట్వర్క్ ఏ.హెచ్.సి విభాగం డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఎన్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, జి.ఈ.డి.ఎస్ డైరెక్టర్ కిశోర్ బాబు, ఫార్మా.డి ఇన్‌ఛార్జి భవ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పిటిసి సుబ్బారావు

ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను గుంటూరు మండల జెడ్పిటిసి తుమ్మల సుబ్బారావు గురువారం స్థానిక గుజ్జనగుండ్లలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలపై నిజాయితీ, నిబద్ధతతో వార్తలు రాస్తూ భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల కేంద్రం కార్మికుల సంక్షేమానికి కృషి చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలం రెంటపాళ్ళలో ఆంధ్రప్రదేశ్ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం వేతన కార్యదర్శుల, వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి శాఖ జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. యూనియన్ అధ్యక్షులు మంచికంటి మధు బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోరాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆలూరి రమణయ్య మాట్లాడుతూ డివిసి అభయ్‌లో అంతర్భాగమైన మరణ సహాయ నిధి ద్వారా రూ.1,45,800, రిటైర్మెంట్ పథకం ద్వారా వయసు, సర్వీసు ప్రాతిపదికన లక్ష రూపా యలు ఇచ్చే ఏర్పాటు చేస్తున్న సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాలకేంద్రం కార్మికుల సంక్షేమం కోసం డెయిరీ పాలకవర్గం కృషి చేయాలని కోరారు. జిల్లా యూనియన్ అధ్యక్షులు నాగుమోతు రామారావు మాట్లా డుతూ మరణ సహాయనిధి, రిటైర్మెంట్ పథకంలో చేరాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బిఎంసి ఇన్‌ఛార్జి మేనేజర్ టి.గోపి, చైర్మన్ ధూళి పాళ్ల నరేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమా వేశంలో సత్తెనపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, షేక్ నర్రవాడ మస్తాన్ వలి, డి. కోటేశ్వరరావు, కె.వీరబ్రహ్మం పాల్గొన్నారు.

రెంటపాళ్ళ లో నిర్వహిస్తున్న వేతన కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం

నల్లపాటి ప్రమీలాదేవికి నివాళి

కుటుంబ సభ్యులకు రాయపాటి సాంబశివరావు పరామర్శ

ప్రజాశక్తి-నరసరావుపేట

జి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ నల్లపాటి శివరామ చంద్రశేఖర్ (చంద్రం) భార్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ తల్లి ప్రమీలా దేవి బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు గురువారం నల్లపాటి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రం చిన్న కుమారుడు అమెరికా నుండి రావాల్సి ఉన్న నేపథ్యంలో ఆమె అంత్యక్రియలు శుక్రవారం జొన్నలగడ్డ గ్రామంలో నిర్వహించనున్నారు.

అరవిందబాబుకు రాయపాటి పరామర్శ

ప్రజాశక్తి-నరసరావుపేట

నరసరావుపేట నియో జకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తండ్రి మోహన్‌రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు, చదలవాడను తన హాస్పిటల్‌లో కలిసి గురువారం పరామర్శించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-దుర్గి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, ఈవీటీజిం గ్ లపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై తురకా వెంకట రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సంకల్పం, చిత్తశుద్ధి ,క్రమ శిక్షణ, కార్యచరణ వుంటే విజయానికి చేరువవుతామని అన్నారు. సమాజంలో నిరుగ్మతలను పారదోలేందుకు యువ త నడుం బిగించాలన్నారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ లకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడి బంగారు భవిష్యత్ ను పాడు చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కాలేజీ ప్రిన్సిపాల్ కె.వి.రమణ మాట్లాడుతూ విజయం అనే నాణేనికి లక్ష్యం, సాధన బొమ్మ బొరుసు లాంటివని అన్నారు. 'సాధించగలను' అనే శక్తివంతమైన ఆలోచనే అనేక విజయాల వెనుక వున్న రహస్యమని చెప్పారు. అనంతరం కాలేజీ అధ్యాపకులు ఎస్సై ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి యూనిట్ అధికారులు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

అధికార పార్టీకి కొమ్ముగాస్తున్న కమిషనర్ : టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ మునిసిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ అధికార ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల అభిమానులు పట్టణంలో ఫ్లెక్సీలు వేశారని, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు కమిషనర్ కొమ్ముకాస్తూ ఏకపక్షంగా వ్యవహరించి కేవలం టిడిపి ఫ్లెక్సీలు మాత్రమే తొలగించారని వారు ఆరోపించారు. స్థానిక శివయ్య స్తూపం నుండి గురువారం ప్రదర్శనగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరి నిరసన తెలియజేశారు. కార్యాలయం ఎదురుగా 'మునిసిపల్ కమిషనర్ డౌన్.. డౌన్' అంటూ నినాదాలు చేశారు. అధికార పార్టీకి అనుకూలంగా మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నారని అన్నారు. టిడిపి ఫ్లెక్సీలే ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు. కమిషనర్ బయటకు రావాలంటే నినాదాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో మేనేజర్ శ్రీనివాసులకు వినతిపత్రం అంద జేశారు. టిడిపి ఫ్లెక్సీలు తొలగించిన విధంగానే వైసిపి ఫ్లెక్సీలనూ తొలగించాలని డిమాండ్ చేశారు. నిరసనలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు పివి సురేష్ బాబు, షమీం ఖాన్ , మురళి యాదవ్, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న టిడిపి నాయకులు

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

నూతనంగా 302 మందికి పింఛన్లు మంజూరు

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో దేశ చరిత్రలోనే ముందున్న వ్యక్తి సిఎం జగన్ మోహన్ రెడ్డి అని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు ప్రశం సించారు. మండలంలో నూతనంగా మం జూరైన 302 మందికి సామాజిక పింఛన్లను గురువారం ఆయన అంద జేశారు. ముందుగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పింఛన్లు పెంచుతున్నారని చెప్పారు. మొదట రూ.2 వేలు ఇచ్చిన సీఎం జగన్ ఇప్పుడు రూ.2,750 ఇస్తున్నారన్నారు. వచ్చే ఏడాది జనవరిలో రూ.3వేలు పెన్షన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికలకు ముందు పెదకూరపాడు నియోజకవర్గంలో కేవలం 29,910 మందికి పింఛన్ల రూపంలో రూ.3.07 కోట్లు ఇచ్చారన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 38,344 మందికి పింఛన్ల రూపంలో ప్రతి నెలా రూ.10.59 కోట్లు అందిస్తున్నట్లు చెప్పారు. సచివాలయ వ్యవస్థతో పాలనను, పథకాలను నిరాటంకంగా అమలు చేస్తున్నారని, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి సంక్షేమ సాయం అందిస్తున్నార న్నారు. రానున్న కాలంలో అచ్చంపేటను జిల్లా లోనే నెంబర్ వన్ మండలంగా చేయడమే తన ధ్యేయమని అన్నారు. ఎంపిపి భూక్య రజిని బాయ్, కృష్ణా నాయక్ , ఎంపిడిఒ కె. శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి జి.నరసింహారెడ్డి, సర్పంచ్ కె. వీంబాబు, కన్వీనర్ సిహెచ్. చంద్రయ్య, ఎన్.చంద్రబాబు తది తరులు పాల్గొన్నారు

పాతగణేశునిపాడులో 'గడపగడపకు' లో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు

ఇళ్ల పట్టాల కోసం ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వత్తి చేకూరుతుందని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాతగణేశునిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలోని నలబై సాధువు కుటుంబాలు తమకు ఇళ్ల పట్టాలు కానీ, రిజిస్ట్రేషన్ కానీ లేవని ఆయన దృష్టికి తెచ్చారు. తాము నివాసం ఉంటున్న భూమిని రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత యజమాని పిడుగురాళ్ల వైసిపి కో ఆప్షన్ మెం బర్ శెట్టిపల్లి పూర్ణాతో మాట్లాడారు. త్వరలోనే వారికి భూమిని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పడంతో ఆయనను మహేష్‌రెడ్డి అభినందించారు. వైసిపి మండల అధ్యక్షులు సిహెచ్ పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరభద్ర రామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటి చైర్మన్ ఎం.వెంకటేశ్వరరెడ్డి,ఎంపిడిఒ కాశయ్య, పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

పార్టీ కన్వీనర్లతో వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అయ్యప్ప నగరంలోని అభయాంజ నేయస్వామి కళ్యాణ మండపంలో గురువారం వాలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికలే లక్ష్యంగా వాలంటీర్లు కన్వీనర్లతో కలిసి కృషి చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ఈ నియోజకవర్గంలో గతంలో కన్నా అధిక మెజార్టీతో తనను గెలి పించాలని కోరారు.జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవ స్థతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని, ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామన్నారు.

పిన్నెల్లి సోదరులకు సన్మానం

ప్రజాశక్తి, మాచర్ల

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి యువజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట రామిరెడ్డిలకు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తనకు యార్డు చైర్మన్ పదవి ఇవ్వడంపై పెద్దన్న తాడి వెంకటేశ్వరరెడ్డి, ఉప్పలపాడు గ్రామ పెద్దలతో కలిసి గురువారం పిన్నెల్లి సోదరులను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన కె.పాండురంగా రావును యార్డు వైస్ చైర్మన్‌గా, డైరెక్టర్లుగా ఎ.నారాయణ, జి.బాలజనార్ధన్‌రావును నియమిం చారు. ఈ నేపథ్యంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డిలను గురువారం ఉదయం కలిశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పి.నరసింహారావు, సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

జంగా ఎన్నికపై హర్షం

ప్రజాశక్తి-మాచవరం

రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు, శాసనమండలి విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని మాచవరం మండల ప్రజా ప్రతి నిధులు గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి దారం అమ్ములమ్మ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులుగా తిరిగి జంగా కృష్ణమూర్తిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం హర్ష ణీయమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. జెడ్పిటిసి శివ యాదవ్, వైసిపి కన్వీనర్ చౌదరి సింగరయ్య, పిడుగురాళ్ల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వి.రమేష్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జానీ, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలో నూతనంగా మంజూరైన 312 పింఛన్లను శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు పెదకూరపాడు మండల అభివృద్ధి అధికారి నరసింహారావు తెలిపారు.

త్రిపురాపురంలో 'గడపగడపకు'

ప్రజాశక్తి-నూజెండ్ల

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాకు ఓటు వేయను వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని జంగాలపల్లి సచివాలయ పరిది లోని త్రిపురాపురంలో బుధవారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.

అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది

ఆరోగ్య సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణంలోని 45, 46, 47వార్డు సచివాలయాల పరిధిలో గురువారం మహిళలు, చిన్నారుల్లో రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఎం.సుచిత్ర మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, చిన్నారుల్లో రక్తహీనత ప్రధాన సమస్య అన్నారు. దీనిని అధికమించేందుకు ఐరన్ లభించే పోషకాహారాలను తీసుకోవాలన్నారు. జీవితచక్రం ప్రదర్శనను చూపి, రక్తహీనతతో వచ్చే సమస్యలను వివరించారు. సుజాత, సునీత, విజయకుమారి, సువర్ణకుమారి, ఎలిజబెత్‌లు పాల్గొన్నారు.

సంజీవరావును సత్కరిస్తున్న శతాబ్ది ఉత్సవ కమిటీ

టెలిఫిల్మ్ కళాకారుడు సంజీవరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రముఖ టెలిఫిల్మ్ కళాకారుడు మేరుగ సంజీవరావును సత్కరించారు. స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల్లో భాగంగా సంజీవరావును సత్కరించారు. కె.రాజా, వంశి, ప్రదీప్, కె.యేసురాజు, శెట్టి సిద్దార్థ, బాలస్వామి, ప్రసన్నకుమార్, జి.సుబ్బారావు, కె.బాబురావు, మోహనరావు పాల్గొన్నారు.

పేరుకలపూడి గ్రామంలో పార్టీలో చేరిన సభ్యులతో ఎమ్మెల్యే ఆర్కే

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంపై హామీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని పేరుకలపూడి గ్రామంలో ఇటీవల మరణించిన యువకుడు రాజేష్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. గురువారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన బాలుడు నాదెళ్ల జస్వంత్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గం వారు ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంపల గంగాధర్ నూతలపాటి కేశవరావు నాగేశ్వరావు మహేష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితా

ఓటర్ల జాబితాలను చూపుతున్న డిప్యూటీ కమిషనర్‌శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పోలింగ్ బూత్ నెంబర్ 19 నుంచి 65 వరకు (తాడేపల్లి అర్బన్) మరియు బూత్ నెంబర్ 138 నుంచి 196 వరకు (మంగళగిరి అర్బన్) పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్ల జాబితాను ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ప్రదర్శించినట్లు ఎంటిఎంసి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఓటు హక్కు పొందని వారు, మార్పులు చేర్పులు చేయదలచిన వారు ఫారం 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును పొందాలని, ఇందుకు ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద అధికారులను సంప్రదించాలని కోరారు.

ప్రమోషన్లు కల్పించాలని కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి

మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు మురళి మున్సిపల్ కమిషనర్ యు. శారదా దేవికి వినతి పత్రం గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ తప్పనిసరిగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ కుమార్, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎస్. చిన్న రామిరెడ్డి, పల్నాడు జిల్లా కార్యదర్శి ఎన్ రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

బాలల పరిరక్షణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న నవజీవన్‌బాలభవన్ సభ్యులు

ప్రజాశక్తి-తాడేపల్లి

నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నులకపేట మారుతి మహిళ సొసైటీ సభ్యులకు బాలల పరిరక్షణపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ జి.శేఖర్‌బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలలను పరిరక్షించడంతో పాటు వారికి అండగా నిలవాలని కోరారు. 18 సంవత్సరాల్లోపు వయసు కలిగిన వారి అభిప్రాయాలను గౌరవించాలని, వారి మాటలకు విలువ ఇవ్వాలని కోరారు. పిల్లలను కొట్టడం, తిట్టడం, మానసికంగా వేధించడం వల్ల వారు కుంగుబాటుకు గురవుతారని తెలిపారు. ఇది వారి జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని చెప్పారు. బాలలపై లైంగిక వేధింపులు జరగకుండా చూడాలన్నారు. బాలలు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ డి.రమేష్, మారుతి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇఎస్ఐ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పొన్నూరు మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ కార్డులను స్థానిక సిఐటియు ఆఫీసులో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొన్నూరు మండల కార్యదర్శి నిమ్మకూరు రమేష్ బాబు మాట్లాడుతూ ఈఎస్ఐ కార్డుని ప్రతినెల హెల్త్ చెకప్ కోసం ఉపయోగించుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులు క్షేమంగా ఉంటేనే ప్రజలు క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ఈఎస్ఐ కార్డులను అందజేస్తున్న ఎన్. రమేష్‌బాబు

పింఛన్లకు ఏడాదిలో రెండుసార్లు అవకాశం

పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి -దుగ్గిరాల

అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు మంజూరు చేస్తారని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల స్థాయిలో నూతనంగా అర్హులైన 289 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన పింఛన్లు పొందటానికి సంవత్సరానికి రెండు సార్లు జూన్-డిసెంబర్ నెలలో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. పింఛన్ల కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాలంటీర్ నమోదు చేసుకొని ఇంటికి తెచ్చి ఇస్తారన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ సమాజంలో పేదవారు పేదరికంలో మగ్గ కూడదని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పింఛన్లను పెంచుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.సంతోష రూపవాణి, జడ్‌పిటిసి ఎం.అరుణ, యాడ్ చైర్మన్ షేక్ బాజీ ఎంపీడీవో కుసుమ శ్రీదేవి, తహాశీల్దార్ కె మల్లేశ్వరి వివిధ గ్రామాల సర్పంచులు పి.కృష్ణ ప్రసాద్, ఇ, రమేష్ ,ఉన్నాం రూస్నీ , కె. సురేష్ ,పి. మేరమ్మ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు గురువారం కొల్లిపర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా ఆయన నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు భాగంగా ఈ నూతన సంవత్సరం నుంచి రూ.2500 ల పింఛన్‌ను రూ. 2750కు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి, కొల్లిపర సర్పంచ్ పిల్లి రాధిక, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బి, పోతురాజు ,తహాశీల్దార్ నాంచారయ్య , ఎంపీడీవో పి శ్రీనివాసులు, ఎ.పోతిరెడ్డి ఎ. చంద్రారెడ్డి,బి. శివ కోటిరెడ్డి వివిధ శాఖల అధికారులు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వివరాలు వెల్లడిస్తున్న ఆర్యవైశ్య సంఘాల బృందం

8న సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-తెనాలి

సంక్రాంతి పడుగను పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం, అనుబంధ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయా సంఘాల అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, కొండవీటి లక్ష్మీపద్మావతి చెప్పారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 8న ఆలయ ప్రాంగణంలో మహిళలకు నిర్వహించే ముగ్గుల పోటీల్లో ఆసక్తి కలిగిన మహిళలు పాల్గొనాలని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి అందించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ముగ్గుల వేసేందుకు మెటీరియల్‌ను స్వయంగా సమకూర్చుకోవాలన్నారు. సమావేశంలో ఆలమూరు పూజ, ఎ.గోవర్ధనలక్ష్మి, సీహెచ్ లక్ష్మీరాజ్యం, బి.ధనలక్ష్మి, సీహెచ్ నాగదుర్గ, కొల్లా గుర్నాధ గుప్తా పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి: ప్రైమ్-9 నూతన సంవత్సర కేలండర్‌ను గురువారం వైసిపి స్థానిక సంస్థల మాజీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ గౌరవాధ్యక్షులు కేళి వెంకటేశ్వరరావు, మేకా అంజిరెడ్డి, యు.కల్యాణ్‌కుమార్, ఆర్.ఎలీష, సుబ్బు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో టిడిపి నాయకులు

టిడిపి నాయకులు అబ్బద్దయ్య గృహ నిర్బంధం

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబ్బద్దయ్యను గురువారం మంగళగిరి పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పట్టణ ఎస్ఐ మహేంద్ర రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి రాష్ట్ర రాస్తారోకోలకు పిలుపునివ్వడం జరిగిందని అందువల్ల బయటకు పోవడానికి వీలులేదని హౌస్ అరెస్ట్ చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

నియంత పోకడలు మానుకోవాలి

రాష్ట్రంలో పోలీసులు నియంతత్వ పోకడలు మానుకోవాలని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబ్బద్దయ్య అన్నారు. గురువారం సాయంత్రం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవో నెం 1తో అనధికారిక ఎమర్జెన్సీని అమలుపరుస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. దీనికి జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ అరెస్ట్‌లు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు.

కళ్లంలో సంకల్ప్ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో గురువారం జాతీయ స్థాయి సాంకేతిక విద్యార్థుల సదస్సు సంకల్ప్-2023 వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకలకు రైల్వే డిఆర్‌ఎం యం.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభ సభలో రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక, సాంకేతిక యుగంలో వ్యక్తిగత నైపుణ్యాలతో కంటే టీమ్ వర్క్ ద్వారా విజయాలు సాధించటానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు రెండువేల మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. రోబో ఛాలెంజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, కోడింగ్ హ్యాకథాన్, పేపర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సదస్సులో కళాశాల ఛైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పి.వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బియస్‌బి రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కళ్లం నవ్య, ఇండస్ట్రియల్ రిలేషన్ విభాగాధిపతి డాక్టర్ పి.యల్.మాధవరావు, సదస్సు కన్వీనర్ బి.రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ప్రతిభ చూపిన విజేతలకు ముఖ్య అతిథుల చేతులమీదుగా రూ.2 లక్షల విలువైన బహుమతులు అందచేశారు.

విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకిస్తున్న రైల్వే డిఆర్‌ఎం తదితరులు

అధిక వార్షిక వేతనంతో తిరుమల విద్యార్థులకు కొలువులు

ప్రజాశక్తి - నరసరావుపేట

మల్టీనేషన్ కంపెనీ డేటా లాజిక్‌లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ గురువారం తెలిపారు. మండలం లోని జొన్నగడ్డ పరిధిలోగల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గత సంవత్సరం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చెన్నైకి చెందిన డేటా లాజిక్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు 14 మంది ఎంపికవగా, వారిలో రూ.5.40లక్షల వార్షిక వేతనంతో 5గురు విద్యార్థులకు కొలువులు లభించాయని తెలిపారు. విద్యార్థులకు గురువారం అభినందన సభ నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైస్ ఛైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, కోశాధికారి దండా బ్రహ్మానందం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్, అసిస్టెంట్ ప్లేస్మెంట్ అధికారులు సాంబశివరావు, శ్రీకాంత్, కళాశాల అధ్యాపకులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

నాక్ గుర్తింపు పత్రాన్ని చూపిస్తున్న కళాశాల ఛైర్మన్, తదితరులు

మలినేని కళాశాలకు నాక్ ఎ ప్లస్ హోదా

ప్రజాశక్తి-గుంటూరు : పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజికి జాతీయ స్థాయిలో అత్యుత్తమ విద్యను అందించే కళాశాలల జాబితాలో చోటు దక్కిందని కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో పెరుమాళ్లు మాట్లాడుతూ గత నెలలో కళాశాలను సందర్శించిన నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం కళాశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన, ఉత్తమమైన నైపుణ్యాలను గుర్తించి, తమ కళాశాలకు నాక్ ఎ ప్లస్ గ్రేడ్ గుర్తింపును అందజేసిందని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా విద్యార్థినులకు ఉత్తమ విద్యను అందించటంలో ఇప్పటికే ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని ఛైర్మన్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించటానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలేజి డైరెక్టర్లు డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, డాక్టర్ దేవిరెడ్డి శ్రీనివాస కుమార్, డీన్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, ప్రొఫెసర్ జంపని కిషోర్ పాల్గొన్నారు.

ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన

ప్రజాశక్తి -కొల్లిపర: వైఎస్ రాజశేఖరరెడ్డి, అన్నాబత్తుని సత్యన్నారాయణ, గుదిబండి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం జాతీయ స్థాయి ఒంగోలు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు గురువారం అట్టహాసంగా కొల్లిపరలో ప్రారంభించారు. ఆరుపళ్ల ఎద్దుల బల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించిన తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, వైసిపి నాయకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి, సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి, కోమలూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఎ హరికోటిరెడ్డి, వైసిపి నాయకులు ఎ చంద్రారెడ్డి, అవుతు పోతిరెడ్డి, అవుతు నాగేశ్వర రెడ్డి, కృష్ణ కిషోర్ రెడ్డి తదితతరులు పాల్గొన్నారు.

క్రీడలకు హాజరైన విద్యార్థినులు

క్రీడా జ్యోతిని అందుకుంటున్న జెసి రాజకుమారి

మహిళా పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా 25వ మహిళా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ గురువారం స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి విద్యార్థులకు అందచేశారు. క్రీడల ప్రారంభ సూచికగా జేసీ బెలూన్లు ఎగుర వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు చదువు, ఆటల్లో రాణించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల ద్వారా భవిష్యత్‌లో జీవితంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలను సులువుగా అదిగమించటానికి తగిన సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. మరొక అతిథి దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న తెలుగు క్రీడాకారులు పివి సింధు, కిడాంబి శ్రీకాంత్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాణించాలన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 21 పాలిటెక్నిక్ కాలేజిల నుండి సుమారు 200మందికిపైగా విద్యార్థినులు ఈ స్పోర్ట్స్ మీట్‌కు హాజరయ్యారు. 15 క్రీడాంశాలోల విద్యార్థినులు పోటీ పడ్డారు. మొదటి రోజు జరిగిన వాలీబాల్ పోటీల్లో ఆతిధ్య మహిళా పాలిటెక్నిక్ విజేతగా నిలవగా, బుడంపాడు సెయింట్ మేరీస్ మహిళా కాలేజి రెండో స్థానంలో నిలిచింది. చెస్ పోటీల్లో హిందూ పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థిని సిహెచ్. వైష్ణవి, ప్రభుత్వ మహిళా కాలేజి విద్యార్థిని ఎం.దీపిక ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.షటిల్ బాడ్మింటన్‌లో సాయి తిరుమల కాలేజి విద్యార్థిని ఎస్.దాక్షాయణి, సెయింట్ మేరీస్ కాలేజి విద్యార్థిని పి.తన్మయి మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ఎస్.ప్రభాకరరావు, నల్లపాడు ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ టి.శేఖర్, అధ్యాపకులు, కోచ్‌లు పాల్గొన్నారు.

ఓవరాల్‌ఛాంప్ మాచర్ల న్యూటన్స్

ప్రజాశక్తి-గుంటూరు

గత రెండ్రోజులుగా స్థానిక బిఆర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ గురువారం ముగిసింది. ఈక్రీడల్లో నల్లపాడులోని ప్రభుత్వ ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజి ఓవరాల్ గేమ్స్ చాంపియన్‌షిప్ గెలుచుకుంది. అలాగే ఓవరాల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ మాచర్ల న్యూటన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజి, ఓవరాల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పొన్నూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థి కె.నవీన్ గెలుపొందాడు. క్రీడల ముగింపు సందర్భంగా నిర్వహించిన సభలో ఎంబిటిఎస్ కాలేజి ప్రిన్సిపాల్ టి.శేఖర్, గుంటూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకరరావు, రిటైర్డ్ ఇంజినీర్ జె.వెంకటరెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు, మెడల్స్ అందచేశారు. కార్యక్రమంలో ఎంబిటిఎస్ కాలేజి శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో విద్యార్థుల పోటీ

ముగిసిన పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్

ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్‌షిప్ అందుకుంటున్న ఎంబిటిఎస్ విద్యార్థులు

వ్యవసాయానికి ఆధునిక డ్రోన్‌లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మార్కెట్‌లోకి అదామా ఇండియా కంపెనీ అధునిక డ్రోన్లు విడుదల

వ్యవసాయంలో పెట్టుబడిని తగ్గించి రైతులకు ఉపశమనం కల్గించేందుకు పురుగు మందుల పిచికారిని డ్రోన్ల ద్వారా చేపట్టేందుకు అదామా ఇండియా కంపెనీ అధునిక డ్రోన్లను గురువారం గుంటూరులో మార్కెట్‌లోకి విడుదల చేశారు. స్థానిక గ్రాండ్ నాగార్జున హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆదామా కంపెనీ సిఈవో షాహిన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో పిచికారి జరిగే విధంగా డ్రోన్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ స్ప్రేయింగ్ సేవల ద్వారా రైతులు తమ పంటపై మెరుగ్గా, ఏకరీతిలో, సరిసమానంగా పిచికారీ చేయడంతో పాటు వ్యవసాయ కూలీల కొరతను పరిష్కరించడంలో సహాయపడతాయన్నారు. అధునాతన సాంకేతికత గల ఈ డ్రోన్ స్ప్రేయింగ్, రైతుల సమయాన్ని, పెట్టుబడి వ్యయాన్ని ఆదా చేస్తుందన్నారు. అతిగా రసాయనాల ప్రభావం పడకుండా భద్రత కల్పిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే చాలా జిల్లాల్లో ఫ్లై హై డ్రోన్‌ల ద్వారా స్ప్రే సేవను ప్రారంభించిందన్నారు. ఇజ్రాయెల్ సాంకేతికత ఆధారితమైన తమ సంస్థ ద్వారా గత 13 సంవత్సరాలలో హెర్బిసైడ్స్, క్రిమిసంహారకాలు, శిలీంద్ర సంహారిణులు, జీవ-ఉద్దీపనల వంటి విస్తారమైన పోర్ట్‌ఫోలియోతో రైతులు తమ పంటలను రక్షించుకోవడంలో కీలక భూమిక పోషించామన్నారు. రైతులు, రిటైలర్లు, అదామా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.